RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం , 18 - 4 -2026

# డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీలు జనసామాన్యం కావాలి



మీడియాలో డాక్టరల్/పిహెచ్ డి పట్టా పొందిన వారి పోటోలు చూసి ముచ్చట పడి చదువుతారు.సదరు పిహెచ్ డి సాధించిన వ్యక్తి తమ ప్రాంతం,జిల్లా వారో అయితే మరింతగా సంబరపడు తారు.నిజంగా కూడా ఇది అత్యున్నత విద్యనే.ప్రపంచ వ్యాప్తంగా 8 మిలియన్ల మంది పిహెచ్ డి పట్టా పొందిన వారు ఉన్నారని అంచనా ఉంది.జనాభాలో 0.1 నుండి 1శాతం వరకు ఉన్నారు.యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో ఏటా 70 వేల మంది డాక్టరల్ పట్టాను పొంది మొదటి స్థానంలో ఉన్నారు.తరువాత చైనా, జర్మనీ,యునైటెడ్ కింగ్ డమ్(యుకె),భారత్ ఉంది. ఆల్ ఇండియా సర్వే హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎఐఎస్ హెచ్ ఇ)2021- 2022 నాటి నివేదిక ప్రకారం 2,12,474 మంది పిహెచ్ డీలు పొందిన వారు ఉన్నారు. ఇందులో మహిళలు 99 వేల మంది ఉన్నారు.2025 జూన్ 25 నాటికి 1,338 విశ్వవిద్యా లయాలు ఉన్నవి.వీటిలో 42 వేల అనుబంధ కళాశాలలతో పాటుగా రాష్ట్ర విశ్వ విద్యా లయాలు 441, ప్రైవేటు 455,డీమ్డ్ 126,కేంద్ర విశ్వ విద్యాలయాలు 52 ఉన్నవి. మాస్టర్ డిగ్రీ పొందిన వారు ప్రభుత్వ,ప్రైవేటు విశ్వ విద్యాలయాలలో ప్రత్యక్ష విధానం ద్వారా పిహెచ్ డీలో ఎంపిక కావచ్చు.లేదా కేంద్రీ కృత కమీషన్ పోటీ ఎంపికలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్(యుజిసి)నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్,పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇంటర్వ్యూల ఆధారంగా కూడా పరిశోధకుడిగా ప్రవేశం కావచ్చును.పిహెచ్ డిపరిశోధన పూర్తి కావడానికి 3 నుండి 6 సంవత్సరాలుపడుతుంది.వీరికి మార్గద ర్శిగా/గైడ్ గా యుజిసి మార్గదర్శకాల ప్రకారం నియమించబడిన ప్రొఫెసర్స్,అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ దిక్సూచిగా ఉంటారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీలు ఏమి పరిశోధన లు చేస్తారనేది జనసామాన్యం కు సందేహం రావడం సహజం.సామాన్యంగా సమాజంలో ఉపాయం వచ్చినవారు ఉపవాసం ఉండరనే నానుడి ఉంది. వ్యవసాయ,పారిశ్రామిక యితర రంగాలలో శారీరక, మానసిక శ్రమ చేసి సంపదకు కృషి చేస్తున్నారు.అయితే కొంత మంది శ్రామికులు మాత్రం తాము చేస్తున్న పనులను పరిశీలించి, పరిశోధించి కొన్ని మెలకు వులను కనుగొని సులువుగా పనులను పూర్తి చేసే కొత్త పని విధానాలను కనుగొంటారు. అలాగే పిహెచ్ డి చదివే వారు కూడా వ్యవస్థీకృతమైన సమస్యలను తీసుకుని పరిశోధించి నిర్మాణాత్మకమైన పరిష్కారం పొందే ప్రయత్నాలపై థీసిస్ (పరిశోధన వ్యాసాన్ని)ను సమర్పిస్తారు. అట్టి థీసిస్ లలో సమస్యలకు సరళమైన పరిష్కారాన్ని పొందడానికి స్పష్టంగా నిర్వచించబడిన లక్ష్యాలను సూచిస్తారు.పరిశోధన లక్ష్యాలు సాధించడానికి చేయవలసిన ప్రయత్నాలను వివరిస్తారు.అట్టి వివరణలు నిర్ధిష్టమైనవిగా,కొలవదగినవిగా,సాధించగలిగేవిగా,వాస్తవికమైనవిగా,తార్కికంగా పరిశీలించదగినవిగా ఉంటాయి.ఇంకా సమయ వ్యవధిలో అందుబాటులో ఉన్న వనరులతో సహేతుకంగా సాధించే ప్రయోజనాలను కూడా తెలుపుతారు.పిహెచ్ డీల పరిశోధనలలో సాధారణ లక్ష్యాలు, నిర్దిష్ట లక్ష్యాలు ఉంటాయి.సాధారణ లక్ష్యాలలో ఏమి సాధించాలనిఆశిస్తున్నారో తెలియచేస్తారు. ఇవి తక్కువ సంఖ్యలో ఉంటాయి.ఇక నిర్దిష్ట లక్ష్యాలు స్వల్పకాలికమైనవి, దృష్టి పరంగా ఇరుకైనవి.ఇవి ఎక్కువ సంఖ్యలో ఉంటాయి.క్రమ పద్ధతిలో వివిధ అంశాలను పరిష్కరించేవిగా పరిశోధనలలో వివరించుతారు.ఈపిహెచ్డీలకు డాక్టరల్ అత్యున్నత విద్యా అర్హతతోపాటుగా విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్స్ గా,పరిశోధన సంస్థలలో శాస్త్రవేత్తలుగా,కార్పొరేట్ రంగంలో రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్(ఆర్ &డి),నిపుణులుగా,కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & పారిశ్రామిక పరిశోధన(సిఎస్ ఐఆర్),డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్ డిఓ),భారతీయ అంతరిక్షం పరిశోధన సంస్థ(ఐఎస్ఆర్ఓ) లోడేటా సైంటిస్ట్ గా,పాలసీ మేకర్ గా ఉద్యోగ నియామకాలకు అవకాశం ఉంటుంది. కరీంనగర్ కాపువాడకు చెందినబొమ్మ శ్రీనివాస్,పద్మ కూతురు బొమ్మ శ్వేత ఎంటెక్అనంతరం పీహెచ్డీలో 2018 సెప్టెంబర్ లో ప్రవేశమై 2026 ఫిబ్రవరిలో పూర్తి చేసింది.గైడ్స్ గా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొపెసర్ జి.మల్లేశం, సీబీఐటీ ప్రొఫెసర్ జి. సురేశ్ బాబులు మార్గదర్శకం చేశారు.6 సంవత్సరాలలోపు ఇద్దరు కూతురులు ఉన్నప్పటికీ పట్టుదలతో భర్త ఈర్లపల్లి అనిల్ ప్రోత్సాహంతో డాక్టరల్ పట్టాను పొందినారు. శిలాజ ఇంధనాల విద్యుత్ వినియోగాన్ని తగ్గించి పునరుత్పాదక ఇంధన వనరుల విద్యుత్ ను వినియోగించుకోవాలని సూచించారు.ముఖ్యంగాడీసెల్,పెట్రోల్ వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రికల్ వెహికల్స్ (ఇవి) వాడకం పెరుగుతుంది.అట్టి ఇవి వాహనాల ఛార్జింగ్ లో పీక్ లోడ్(విద్యుత్ సరఫరా లో గరిష్ట స్థాయి వినియోగం), విద్యుత్ వృధా అవుతుంది.ఛార్జింగ్ చేస్తున్న క్రమంలో పవర్ కన్వర్షన్ ప్రాసెస్ లో ఏసీ (ఆల్టర్నేటివ్ కరెంటు) నుండి డీసీ(డైరెక్ట్ కరెంటు)మార్చే క్రమంలోను,కేబుల్స్ వలనకరెంటు వృథా అవుతుంది.ఇవి వాహనాల ఛార్జింగ్ కు ఎక్కువ సమయం పడుతుంది.ఇవి వాహనాల ఛార్జింగ్ లో సోలార్ విద్యుత్ వినియోగం తక్కువగా ఉంది. స్మార్ట్ మేనేజుమెంట్ లో లోపాలు.బ్యాటరీలమన్నిక కాలం తగ్గుతుందని అలాగే పలు సమస్యలను థీసిస్ లో సమర్పించింది.అందుకు పరిష్కారంగా ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ లలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ అమర్చుకుని(సోలార్ పవర్ ప్లాంటు) ఉత్పత్తి అయ్యే విద్యుత్ తో ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ వినియోగించుకుంటే సమస్యలు సమసిపోతాయనిసూచించారు.అలాగే ఛార్జింగ్ స్టేషన్ లలో పెట్టుకున్నసోలార్ పవర్ సరఫరాను గ్రిడ్(విద్యుత్ సరఫరా దారుల నుండి వినియోగదారులకు ప్రసారం చేసే,పంపిణీ చేసే నెట్ వర్క్)అనుసంధానంచేసుకుంటే కూడా పర్యావరణ,జీవావరణ పరిరక్షణకు తోడ్పడమే కాకుండా ఆర్థికంగా లాభాదాయకమని థీసిస్ లో సమర్పించారు. ఈరోజు జన సామాన్యం ఎదుగుదలకు అవరోధాలు అనేకం ఉన్నవి.అందులో జస్టిస్ డిలైడ్ ఇస్ జస్టిస్ డినైడ్ ఉంది.1215 జూన్ 15 న ఇంగ్లాండ్ రాజు,భూస్వాముల మధ్య రాతపూర్వకమైన రాసుకున్న ఒప్పందం రాజ్యాంగ చట్ట పాలనకు బాటలు వేసింది.మాగ్నా కార్టాగా,ఆర్టికల్స్ గా మానవ హక్కులకు మార్గం చూపినవి.811 సంవత్సరాల క్రితం మాగ్నా కార్టారాజ్యాంగ చట్ట పాలనకు మార్గం చూపింది.భారత రాజ్యాంగంఅమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడిచింది.అయినగాని కక్షిదారులకు సరళంగా,సకాలంలో న్యాయం జరుగడం లేదు.నేషనల్ జ్యుడీషియల్డేటా గ్రిడ్(ఎన్ జెడిజి)వెల్లడించిన లెక్కల ప్రకారం 4,87,91,844 కేసులు పెండింగ్ లో ఉన్నవి.2026ఫిబ్రవరి 10 న ట్రాన్స్ పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదించినఅవినీతి అవగాహన సూచికలో182 దేశాలు మరియు భూభాగాలలో భారత దేశం 39 స్కోర్ తో 91వ,స్థానంలో ఉంది.ప్రభుత్వ శాఖలలో లంచగొండి తనంతో ప్రజలుఅనేక ఇబ్బందులకు గురవుతున్నారు.అలాగే నిరుద్యోగ సమస్య దినదినం పెరుగుతుంది.లేబర్ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ (ఎల్ ఎఫ్ పీఆర్) దేశవ్యాప్తంగా 3,75,262 మంది నుండి సేకరించినసమాచారం ఆధారంగా వెల్లడించిన వివరాల ప్రకారం 15 సంవత్సరాల వయస్సు పైబడిన వారు 2026 మార్చిలో 55.4 శాతం నిరుద్యోగులుగా ఉన్నారు.కాబట్టి డాక్టర్ ఆఫ్ పిలాసఫీలు జనసామాన్య హితమైన సమస్యలపై కూడా డాక్టరల్ థీసిస్ సమర్పించి ప్రజలు చైతన్యం కావడానికి,ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచడానికి కృషి చేయాలని ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారు.



మేరుగు రాజయ్య
సెల్:9441440791

# నేడు మండలంలో విస్తృతంగా పర్యటించనున్న మంత్రి లక్ష్మణ్ కుమార్



ధర్మారం (తెలంగాణ వాణి)

ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 గంటలకు పత్తిపాక వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభిస్తారు. 9 గంటలకు ధర్మారం వ్యవసాయ మార్కెట్ నందు ఒక కోటి 40 లక్షల వేగంతో నూతనంగా నిర్మించే కవర్ షెడ్డు కు భూమి పూజ నిర్వహిస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన మీటింగ్లో రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఉదయం 10 గంటలకు రైతు సోదరులకు వ్యవసాయ యంత్ర పరికరాలను మార్కెట్ కార్యాలయంలో అందిస్తారు. ఉదయం 10:30 గంటలకు సీఎంఆర్ చెక్కులను మార్కెట్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కార్యకర్తలు నాయకులు విధిగా హాజరై విజయవంతం చేయగలరని రాగిరెడ్డి తిరుపతిరెడ్డి కోరారు.

# గిరిజన వసతి గృహ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దు.. బాలికలకు ఏ ఇబ్బంది రావద్దు కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ (తెలంగాణ వాణి ప్రతినిధి)








గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బాలికలకు వసతులు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం గా వ్యవహరించవద్దని సూచించారు.శుక్రవారం రాత్రి కరీంనగర్ లోని రామ్ నగర్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు.వసతి గృహాన్ని మొత్తం పర్యవేక్షించారు.వంటగది టాయిలెట్స్ విద్యార్థుల ఉండే వసతి గదులను పరిశీలిం చారు.బాలికలతో మాట్లా డారు.ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.గిరిజన సంక్షేమ శాఖ అధికారుల తోను మాట్లాడారు.బాలికల సంఖ్య వసతుల కల్పన సౌకర్యాలు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.భోజనము వసతులు ఎలా ఉన్నాయని బాలికలను తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచన లు చేశారు.వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దోమల బెడద లేకుండా చూడాలన్నారు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని వసతుల కల్పనలో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించ వద్దని పేర్కొన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు.ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిటిడిఓ సంగీత అర్బన్ తహసిల్దార్ నరేందర్,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇండ్ల నిర్మాణం పనులు పూర్తయ్యేలా చూడండి.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించా రు.శుక్రవారం రాత్రి కరీంనగర్ నగర పరిధిలోని నాలుగో డివిజన్ గోపాల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు.స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ గృహ నిర్మాణ శాఖ అధికా రులు పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు చెల్లించాలని ఆదేశించారు. లబ్ధిదా రులు ఎలాంటి ఇబ్బందులు పడ కుండా చూడాలన్నారు.ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టేలా చూడాలని డిజైన్ లోను ఎలాంటి మార్పు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ భూపతి రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. సఖి కేంద్రం సందర్శనకరీంనగర్ సప్తగిరి కాలనీలో ఉన్న సఖి కేంద్రాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు.ఈ సందర్భం గా సఖి కేంద్రం నిర్వహణ సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు.సఖి కేంద్రం నిర్వాహ కులు బాధితులకు అత్యుత్త మ సేవలందించాలని ఆదేశించారు.బాధితులకు తగిన కౌన్సిలింగ్ ఇస్తూ భరోసా కల్పించాలని సూచించారు.భరోసా కోసం వచ్చే బాధితులకు అనంత అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సఖి కేంద్రంలో రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తోపాటు సఖి కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ నివేదిక తక్షణమే వెంటనే అమలు చేయాలి

## - టీజీఈ జెఎసి నాయకులు డిమాండ్

ఎర్రుపాలెం (తెలంగాణ వాణి)




ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండో పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పీఆర్సీ గడువు పొడిగించకుండా, వెంటనే నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీజీ జెఎసి ఎర్రుపాలెం మండలం కమిటీ డిమాండ్ చేశారు. టిజిఈ జేఏసీ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన ప్రదర్శన చేయటం జరిగింది. ఈ నిరసన ప్రదర్శనలో టీజీఈ జెఎసి జిల్లానాయకులు అనుమోలు కోటేశ్వరరావు సంగిరెడ్డి కంచర్ల శ్రీనివాసరావు బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి పి జి హెచ్ ఎం శ్యాం బాబు, బి ముత్తయ్య ప్రతాపరెడ్డి బాలయ్య భూనోత్ శివుడు కేజీబీవీ కృష్ణవేణి మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి డిమాండ్ చేశారు.
జిపిఎఫ్, సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డిఎ లను ప్రకటించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరుతూ ఉద్యోగుల టీజీఈ జెఎసి నాయకత్వంలో దశలవారీ పోరాటంలో భాగంగా మండల, జిల్లా కేంద్రాల్లో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. టెట్ అర్హత మార్కులు తగ్గించాలని కోరితే పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్స్, గురుకులాల ఉద్యోగులకు 010, హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేశారు తర్వాత ఎమ్మార్వో గారు ఈ సమస్యలన్నిటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రిటైర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, భూషణ్ రాజు, ఎం బాబురావు, రాఘవ, లుక్య, నీలం సైదారావు, కాజా మొహిద్దిన్, జీవన్ బాబు, రామకృష్ణ, సుధాకర్, నాగభూషణ్ రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు త్రివేణి, సిఆర్పి శ్రీలత, సుభాషిని, గ్రామ కార్యదర్శి నాగేంద్ర రెడ్డి, నాగరాజు, స్రవంతి, నందిని, నాగేశ్వరరావు, రెడ్డి సాంబయ్య రామకృష్ణ గోపికృష్ణ పుల్లయ్య శంకర్ యాకోబు పద్మజ నరసింహారావు సిహెచ్ నాగేశ్వరావు సతీష్ వెంకటరమణయ్య ఆర్ ఐ రవికుమార్ జిపిఓ లు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు సూపరింటెంట్ శ్రీనివాసరావు, ఎండిఓ సీనియర్ అసిస్టెంట్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలి

## తెలుగు రాష్ట్రాల ఉమ్మడి సాగునీటి అవసరాలను తీర్చాలి
## నీటి పారుదల రంగాన్ని ప్రభుత్వాలు ప్రాధాన్యతగా గుర్తించాలి
## వేలేరుపాడు రైతాంగానికి సాగునీటి భరోసా కల్పించాలి
## సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా

అశ్వరావుపేట (తెలంగాణ వాణి)




పెద్దవాగు (గుమ్మడెల్లి) ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులను తక్షణమే చేపట్టి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రైతాంగానికి సాగునీరు అందించాలనిసిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. సిపిఐ వేలేరుపాడు మండల సమితి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దవాగు ప్రాజెక్టు నుండి వేలేరుపాడు వరకు చేపట్టిన పాదయాత్రను వారు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రైతాంగానికి వరప్రదాయినిగా ఉన్న ఈ ప్రాజెక్టు నిర్వహణను పాలకులు విస్మరించడం వల్ల వేలాది ఎకరాలు సాగుకు దూరమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు శిథిలమై రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, అత్యవసరంగా నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయకపోతే రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. రైతాంగ ప్రయోజనాల కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని, ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.డి. సలీం, నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వి. పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే లక్ష్యం రోడ్డు ప్రమాదాల్లోనే మరణాలు

## ఎక్కువ రోడ్డు పరిస్థితులకు అనుగుణంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి
## మద్యం సేవించి వాహనాలు ముట్టకోమని శపథం చేయాలి
## 'అరైవ్- అలైవ్ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి

కరీంనగర్ (తెలంగాణ వాణి)





ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఉండడమే ముఖ్యమని, సురక్షితంగా ఇంటికి చేరాలన్నదే తమ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లో అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంగా చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య కంటే రోడ్డు ప్రమాదాలే అతిపెద్ద సవాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతఏడాది రాష్ట్రంలో హత్యల వల్ల 800 మంది ప్రాణాలు కోల్పోగా, రోడ్డు ప్రమాదాల వల్ల ఏకంగా 7500 మంది మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్, రవాణా శాఖల బాధ్యత మాత్రమే కాదని, వార్డు మెంబర్ నుండి ముఖ్య మంత్రి వరకు అందరూ ఇందులో భాగ స్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. అందుకే మొదటిసారిగా పోలీస్ శాఖ కార్యక్రమాన్ని ప్రజాపాలన- ప్రగతి ప్రణాలికలో చేర్చడం జరిగిందన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రమాదాల్లో 70శాతం మరణాలు ద్విచక్ర వాహనదారులవే ఉంటున్నాయని, బైక్ నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, తప్పనిసరిగా స్ట్రిప్ పెట్టుకోవాలని సూచించారు. స్ట్రిప్ లేకపోతే ప్రమాద సమయంలో హెల్మెట్ ఎగిరిపోయి ప్రాణాపాయం సంభవిస్తుందని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ వచ్చిన తర్వాతే పిల్లలకు వాహనాలు ఇవ్వాలని, విద్యార్థులు కూడా బైకుల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి తేవద్దని కోరారు. అరైవ్ అలైవ్ సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి రోడ్డు ప్రమాదరహిత తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. అరైవ్- అలైవ్క సంబందించిన స్కై బెలూన్, పోస్టర్, అరైవ్- అలైవ్ పాట సీడీని డీజీపీ ఆవిష్కరించి హెల్మెట్ లు పంపిణి చేసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసారు. అనంతరం కరీంనగర్ పోలీసుల తరుపున ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రహవీర్, రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత వైద్యం, హిట్ అండ్ రన్ కేసుల్లో ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకుగాను మండల స్థాయిల్లో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ అరైవ్- అలైవ్ కార్యక్రమం డీజీపీ మానస పుత్రిక అన్నారు. గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో మూడు దశల్లో విజయవంతంగా సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని, డీఎంహెచ్ వెంకటరమణ, ఎంవీఐ చక్రవర్తి, ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.